
మాధవీ ఆర్ట్ ప్రొడక్షన్స్

వంశోద్ధారకుడు



లక్ష్మీఫిలింస్

నిర్మాత:
A.S.R. ఆంజనేయులు

దర్శకత్వం:
P. సాంబశివరావు

నటీనటులు :

శోభన్‌బాబు, యస్. వి. రంగారావు, కాంచన,
రావి కొండలరావ్, మాడా వెంకటేశ్వర్రావ్, రావుగోపాలరావు
మాలతి, ఛాయాదేవి, ప్రసన్నరాణి, బేబీ డాలీ

అతిధి నటులు :
అంజలీదేవి, కె. యస్. ప్రకాశరావు, ప్రభాకరరెడ్డి,
రామచంద్ర కాశ్యప.

సాంకేతిక నిపుణులు :-

సంభాషణలు : ఎస్. ఆర్. నంది
పాటలు : ఆచార్య ఆత్రేయ, దాశరధి, డా. సి. నారాయణరెడ్డి, కొసరాజు
సంగీతం : ఘంటసాల
ఫొటోగ్రఫీ : వి. యస్. ఆర్. స్వామి, W.I.C.A.
కళ : వి. సూరన్న, B.A;
ఎడిటింగ్ : కోటగిరి గోపాలరావు
దుస్తులు : బి. నారాయణమూర్తి
మేకప్ : సురేష్‌బాబు, అప్పారావ్, కృష్ణ, రమణ.
స్టంట్ : రాఘవులు & పార్టీ

నేపధ్యగాయకులు :
ఘంటసాల, సుశీల, జానకి, వసంత. మాధవపెద్ది సత్యం, పిఠాపురం నాగేశ్వర్రావ్, విజయలక్ష్మి కన్నారావ్

సాంగ్స్ రికార్డింగ్ & రీరికార్డింగ్ : ఎ. ఆర్. స్వామినాథన్
స్టిల్స్ : కె. వెంకటేశ్వరరావు
పబ్లిసిటీ డిజైన్స్ : ఈరంకి
ప్రెస్ పబ్లిసిటీ : లక్ష్మి ప్రెస్ రిలేషన్స్ (భరద్వాజ
పబ్లిసిటీ : లక్ష్మి ఎడ్వర్‌టైజర్స్
ఎసోసియేట్ డైరెక్టర్ : జి. సి. శేఖర్
ఆపరేటివ్ కెమేరామేన్ : పుష్పాల గోపీకృష్ణ
సౌండ్ ఎడిటర్ : జగదీష్
స్టుడియో : ప్రసాద్, వాసు, కర్పగం, విక్రం, వీనస్
ప్రొసెసింగ్ : విజయా లేబరేటరీ
ఆఫీస్ మేనేజరు : కె. వెంకట్రామయ్యా
ప్రొడక్షన్ కంట్రోలర్ : రామచంద్ర కాశ్యప

నిర్మాత :
A. S. R. **ఆంజనేయులు**

దర్శకుడు :
P. **సాంబశివరావు**

'విధి' అనేది చాలా విచిత్రమైంది. దానికి మానవ జీవితాల్తో ఆడుకోవడమనేది ఒక హాబీలాంటిది.

అలానే 'అదృష్టం' అనేది సినిమా అంతటి అల్లరిది. ఈ రెండూ కూడా మనుష్యుల్ని అందలం ఎక్కించివేయనూవచ్చు, అథఃపాతాళానికి నొక్కి నాశనం చేయనూవచ్చు.

కావాలనుకున్న వాటిని వేరువెయ్యడం; అతకని బ్రతుకుల్ని ముడిపెట్టడం విధికో వెర్రి ఆనందం! అదృష్టానికో చిత్రమైన సన్నివేశం.

మనసున్న మానిసి శ్రీనివాసరావు; మనఃపూర్వకంగా ప్రేమించుకున్న అమర్, గౌరిల మధ్య విధి, అదృష్టం కూడబలుక్కుని జాయింటుగా ఆడిన నాటకమే "వంశోద్ధారకుడు".

మనుష్యుల మధ్య మణిపూసలాంటివాడు శ్రీనివాసరావు. ప్రసవ సమయంలో భార్య పోయింది. పుట్టిన పుత్రుడూ పోయాడు. తట్టుకోలేని షాక్‌తో ఏక్సిడెంట్ పాలవుతాడు.

మెల్లగా తేరుకొనేసరికి డాక్టర్లు, ఆయనిక సంసారిక జీవితానికి పనికిరాడని, బిడ్డలు కలిగే అవకాశం లేదని మరో షాకింగ్ న్యూస్ చెప్తారు. అతనికిక 'ఏడవడానికి' కన్నీరు లేదు. బాధ పడడానికి హృదయం 'చచ్చిపోయింది'. చేస్తున్న పైలట్ ఉద్యోగానికి రాజీనామా యిచ్చి, స్వగ్రామానికి తిరిగి పోతాడు.

ఆ గ్రామంలో చాకులాంటి పైలట్ ఆఫీసర్ అమర్‌కుమార్‌తో పరిచయం అవుతుంది. అతని కార్యదీక్షా, పట్టుదలా అతన్ని ఆకర్షించాయి. తనూ పైలట్ ఆఫీసరేగాబట్టి అతనికి నాచురల్‌గా సన్నిహితుడయ్యాడు.

అమర్ అల్లరిపిల్ల గౌరిని ప్రేమించాడు.మనసు పారేసుకున్నాడు. ఆమనస్సు అనక వెళ్ళి గౌరి మనస్సులో చిక్కుబడిపోయింది. పోయిందిగాబట్టి దాన్ని తిరిగి తీసుకోడానికి వెళ్ళి తనే ఆమె చేతుల్లో చిక్కుకుపోతాడు. ఇద్దర్లో

పొంగే యవ్వనంవల్ల ఒకనాటి వర్షపురోజున కాలుజారారు. కాలు జారింది గాబట్టి గౌరి కన్యగానే గర్భవతి అయింది.

ఒకనాడు అమర్ రిపబ్లిక్ దినోత్సవాల్లో పాల్గొనేందుకు ఢిల్లీ వెళ్లాడు. ఆ వెళ్ళేముందు 'ఫారిన్'లో వున్న తలిదండ్రులకు 'తన మనస్సు గౌరికి యిచ్చేశాను' అని ఉత్తరం రాసి-వాళ్ళు తప్పకుండా అమెను పెళ్ళి చేసుకో వచ్చు అనే గ్రీన్ సిగ్నల్‌ని నంపాయిస్తాడు. అలానే గౌరి తల్లిదగ్గర్నుంచి కూడా గ్రీన్ సిగ్నల్‌ని తీసుకుని ఢిల్లీ వెళ్తాడు.

తిరిగి ఢిల్లీనించివస్తూ విమాన ప్రమాదంలోచనిపోతాడు. పెళ్ళికాకుండానే గర్భవతి అయిన గౌరి ఈ షాకింగ్ న్యూస్‌విని - అబల కదా - ఆత్మహత్యకు తలపడుతుంది.

అదే సమయంలో శ్రీనివాసరావు వచ్చి ఆమెను రక్షించి తనే పెళ్ళి చేసు కుంటాననిన్నీ, మెను కళంకం నించి తప్పిస్తాననిన్నీ చెప్తాడు. కాని మలిన మైనదేహాన్నిమహాత్ముడులాంటి శ్రీనివాసరావుకి అర్పించలేనని ఏడుస్తుంది. కాని శ్రీని విడిచిపెట్టడు. 'ఆమె తనింట్లో దేవాలయంలో వున్నంత పవి త్రంగా వుంటుందనిన్నీ, తనకి కావలసిందల్లా ఒక వంశోద్ధారకుడనిన్నీ'అని ఒప్పించి ఆ పసిపాపకు 'తండ్రి' అవుతాడు.

శ్రీనివాసరావు ఆ పిల్లాడిని తన ప్రాణంతో ప్రాణంగా చూసుకుంటూ వాడి బోసినవ్వుల్లో, తప్పటడుగుల్లో, చిట్టి చిట్టి మాటల్లో లీనమైపోతాడు. తన తర్వాత తన వంశం అంతం అయిపోతుందనీ, తన పేరుని నిలిపే వంశోద్ధా రకుడు' తనకిక ఉండడని అరాటపడిపోయే శ్రీనివాసరావుకి 'చిట్టినాని' ఒక ఆశాజ్యోతి అయాడు.

ఇంతలో విమాన ప్రమాదంలో మరణించాడనుకున్న అమర్ తిరిగి వస్తాడు. గౌరి శాశ్వతంగా 'చచ్చిపోయింది' అని గౌరి తల్లి అతనితో బాధగా చెప్తుంది. అమర్‌కి యిది షాకింగ్ న్యూస్ అయింది.

కొన్నాళ్ళు అదే వూళ్ళో వుంటాడు. గౌరి కొడుకు 'నాని' ఎవరో తెలీక పోయినా-ఆ పసివాడితో చిత్రమైన అనురాగాన్నీ, అనుబంధాన్నీ పెంచు కుంటాడు. చివరికి ఆ 'నాని'ఎవరో కాదు'గౌరి'కొడుకేనని తెలుసుకుంటాడు. గౌరి బతికి వున్నందుకు అతను ఆశ్చర్యపోలేదు. కాని ఆమె శ్రీనివాసరావుని

పెళ్ళి చేసుకుందని ఆక్రోశంతో, కోపంతో, బాధతో - ఆమె ఒకనాడు కనిపిస్తే నానా మాటలూ అంటాడు.

అటు నిజం చెప్పలేక, ఇటు 'కట్టుకున్న' శ్రీనివాసరావుకి అన్యాయం చెయ్యలేక గౌరి లోలోన కుమిలిపోతుంది.

చివరికి అమర్ బ్రతికి వున్నాడనే వార్త శ్రీనికి తెలుస్తుంది. శ్రీనికి యిది షాకింగ్ న్యూస్! గౌరి తననించి దూరమైపోతుందని కాదు, తనకి నిజం తెలుసుగాబట్టి - తన 'వంశోద్ధారకుడు' అనుకున్న 'నాని'- తనకి శాశ్వతంగా పరాయివాడు అయిపోతాడని! ఆలోచించి బాధపడి మథనపడి చివరికి గౌరిని అమర్ చేతుల్లో పెట్టెయ్యడానికే నిర్ణయించుకున్నాడు.

ఆ ఘడియ దగ్గరికి వచ్చేసరికి - గౌరి, శ్రీనివాసరావులమీద కక్షబూనిన 'భుజంగం' అనే విలనుడు 'నాని'ని ఎత్తుకుపోయి లక్షలు యిమ్మని అడుగుతాడు.

శ్రీని తన సర్వస్వాన్ని యిచ్చేస్తానంటాడు.

అయితే 'నాని' తన 'కొడుకే' నని అమర్‌కి తెలుస్తుందా?

శ్రీనివాసరావు 'నాని'ని అమర్‌కి అప్పగిస్తాడా?

గౌరి అమర్‌లు తిరిగి పునః నవజీవితాన్ని గడుపుతారా?

భుజంగానికి ఈ 'కక్ష' ఎందుకు?

తదితర తతిమా విషయాలు చిత్రం చూశాక........

పాట నెం. 1

రచన : ఆచార్య ఆత్రేయ   పాడినది: పి. సుశీల

ప : గుమ్మా! గుమ్మన్నలార
గుమ్మన్నలారో! నారాస గుమ్మడి

చ : నల్లా నల్లానివాడు
సల్లంగ వచ్చినాడు
కోకల్లు కొల్లగొట్టి
కొమ్మెక్కి కూకున్నాడు
సిగిడిచి శీరకోసం
చేతులెత్తి దండమెడితే
వంగివంగి సూశినాడు వగలమారి గుమ్మడు ॥గుమ్మా॥

చ : తెల్లారే చల్ల చిలికి
తీసున్నా ఎన్నముద్ద
ఎనకన్నే వచ్చివచ్చి
ముందున్న ముంతపట్టి
ముద్దంతా తిన్నాడు – నా
మూతికింత రాశాడు
అంతా నేనే తిన్నానని మా అత్తతో చెపుతాననా డు ॥గుమ్మా॥

చ : కంటికి కాటుకెట్టి
గంపా|నె తినపెట్టి
చల్లమ్మ చల్లోయంటూ
ఈదెంట ఎళుతూంటే
ఎదురొచ్చి చల్ల మూస్తా
దింపు దింపు గంపంటే
నీ తిక్కా గిక్కా దింపేసి
గంప కెత్తుతానన్నాను— ॥గుమ్మా

పాట నెం. 2

రచన : ఆచార్య ఆత్రేయ   పాడినది: ఘంటసాల, సుశీల

ప॥ అతడు: రెండుకళ్ళు వెతుకుతున్నవి–
మరి రెండుకళ్లు వెంటపడ్డవి –
ఆమె : ఈ రెండు రెండు కలిసే
ఎండవేళ వెన్నెలొస్తుంది–
చ : కొమ్మ కొమ్మ మనసువిప్పి
గుబులు ఒలకబోస్తూంది–
అతడు : దోర దోర వయసొచ్చి
కాయలు కవ్విస్తున్నవి –
ఆమె : చెట్టు చెట్టు నీడలో
చిలిపితనం పొంచుంది –
అతడు: చెమ్మగిల్లి తోటంతా
జిల్లు జిల్లు మంటూంది –   ॥రెండుకళ్లు॥
చ॥ ఆమె: కిలకిలా సెలయేరు –
గిల్లికజ్జా లాడుతోంది –
అతడు: తళతళా నీరూపు –
తానాలు చేస్తూంది –
తడిసిపోయి సొగసంతా
మిడిసి మిడిసి పడుతూంది –
ఆమె : ఈ మిడిసిపాటు నీ కౌగిట మెత్తబడి పోతుంది—   ॥రెండుకళ్లు॥

పాట నెం. 3

రచన : దాశరథి   పాడినది : ఘంటసాల, జానకి

సాకి : పాపలున్న బాబుల్లారా!
పిల్లలున్న తల్లుల్లారా !
పిల్లలతో మీలోగిళ్ళు – చల్లగ వుండాలి నూరేళ్లు –
ప : ధర్మం చెయ్యండి బాబు
దానం చెయ్యండి –

పిల్లలతో మీలోగిళ్లు - చల్లగ వుండాలి నూరేళ్ళు -
అతడు: తోడూ నీడాలేని పేదలగోడును వినలేరా
ఆమె : పెట్టిపుట్టిన పెద్దలు మీరు బీదల కనలేరా-
అతడు: బాబు చేతితో పైసా ఒకటి-పారేయించండి -
అతడు:ఆమె: చిరంజీవియై చిన్నారిబాబూ జీవించేనండి - ॥ధర్మం॥
చ : అతడు: ఆకలి కడుపుల కన్నంపెడితే కడుపు పండునండీ-
ఆమె : పిల్లలతోటి పాపలతోటి యిల్లు నిండునండి -
అతడు:ఆమె: ఇచ్చేవాడ్ని మెచ్చేవాడు-ఈశ్వరుడేనని తెలియండీ
॥ధర్మం॥

అతడు : పరులకోసమై తన సంతోషం పంచిపెట్టువాడూ
ఆమె : చీకటింటికి తనదీపంతో వెలుగునిచ్చువాడూ
అతడు-ఆమె: త్యాగానికి వెనకాడని వాడు అతడే నిజమౌ దేవుడు-
॥ధర్మం॥

పాట నెం. 4

రచన : సి. నారాయణరెడ్డి పాడినది: సుశీల, ఘంటసాల, పార్టీ

పల్లవి:
ఆమె: మురళీ లోలుడు ఎవడమ్మా-
మోహనరూపుడు ఎవడమ్మా ?
అద్దమరేయి ముద్దులు చిలికి
నిద్దురదోచే దెవడమ్మా— ఆఁ— నెలరేడు ఎవడమ్మా -
కోరస్: వాడే—
ఆమె : ఎవడే ?
కోరస్: వాడే....
ఆమె : ఎవడే ?
కోరస్: వాడే—
ఆమె : అబ్బ, ఎవడే ?
కోరస్: నీ వాడే -
చ:ఆమె: సురపొన్న మాటుగా పొంచీ,
నన్ను విరజాజి తీగలా వంచీ
నా బుగ్గలు దోసిట అదిమీ

తొలిసిగ్గుల మొగ్గలు చిదిమీ
బులిపించి ఎటుదాగుకున్నావు, మరు
తొలికించి మటుమాయమైనావు –
కాదా....కాదా—కాదా...

అతడు : ఔను....

చ: ఆమె: చిలకా పచ్చని చీరకట్టి – జారు
సిగలో జాజుల దండ చుట్టీ
చిరునవ్వులు పెదవుల ముడిచీ
నును పయ్యెద జారగవిడిచీ
కలలోన నను చేరుకున్నావు –
కౌగిలి కోరగా జారుకున్నావు– ఔనా, ఔనా, ఔనా–

ఆమె : ఆఁ—ఏమో–

కోరస్: మురళీ లోలుడు ఒకవంక– ముద్దుల రాధిక ఒకవంక
రాధాకృష్ణుల రాసక్రీడలు – బృందావనికే సుందరడోలికలు
ఆనందాల మాలికలు – హాయ్,హాయ్, హాయ్–

పాట నెం. 5

రచన : ఆచార్య ఆత్రేయ — పాడినది : ఘంటసాల

పల్లవి : నానీ, నా పేరును నిలపాలి – నానీ మనవంశం పెరగాలీ –
ఇంతవాడవు–ఇంతింత వాడివై – నువ్వెంతో పెద్దవాడివై – ॥నానీ॥

చరణం: పసిపాపడు నా నట్టింట –
పారాడాలని తపించినాను –
ఇన్నియేళ్ళ తపసుకు నీవు –
వరమైనావు – తొలిసంబరమైనావు –
మోడు నేడు చిగురించింది–
ముద్దుగా మురిపెం విరబూసింది – ॥నానీ॥

చరణం: బుడి బుడి నడకలు తడబడనీక –
నడక నేర్పెదను నీకీనాడు
తడబడు అడుగుల ముసలితనం

నువ్వే నన్ను నడిపించాలి –
నా నానివి నీవని నే గర్విస్తే–లోకం
నీ నాన్నను నేనని మెచ్చాలీ – ।నా॰నీ।

పాట నెం. 6

రచన : ఆచార్య ఆత్రేయ పాడినది : ఘంటసాల

పల్లవి: అతడు: నువ్వూ నవ్వూ జతగా
నేనూ నువ్వొక కధగా
నిండుగ నూరేళ్ళుండాలి–నువ్
నిండుగ నూరేళ్ళుండాలి–
బ్రతుకే పండుగ కావాలి – నీ
బ్రతుకే పండుగ కావాలి—

కోరస్ : హాపీ బర్త్ డే టూ యూ!

చరణం:అతడు: నిన్ను నేను చూచిన నిమిషం– నాలో ఏదో కదిలింది
నువ్వు వీడివెళ్లిన క్షణమిది–తెలియనిబాధగా మిగిలింది
యీ అనుబంధం వెనకేముందో –ఎవరిని అడగాలి?
అసలెందుకు తెలియాలి ?

చరణం:అతడు: ఎడారివంటి జీవితమందొక – చల్లని చినుకై చినికావు
మమతలు మరచిన మనసుకు మరలా –
మధురిమలేవో చూపావు
నువ్వెవరైతేనేం నేనెవరైతేనేం, కాలం కలిపిందిద్దరినీ
ఏ కలపండి ఇటు కలిపిందో – ఎవరిని అడగాలి ?
అసలెందుకు తెలియాలి?

పాట నెం. 7

రచన : కొసరాజు పాడినది : మాధవపెద్ది సత్యం, పిఠాపురం
నాగేశ్వరరావు, వసంత, విజయలక్ష్మి, తన్నారావు

అతడు: ఎక్కు–రాజా, కొండెక్కు–రాజా....ఎక్కు–రాజా, కొండెక్కు–రాజా
కొండపైన స్వామివారు కూర్చున్నాడూ రాజా— ॥ఎక్కు॥

ఆమె : తాయెత్తుకడతాడు యేరుకొస్త యిస్తాడు
యేడాది తిరక్కుండ పిల్లల పుట్టిస్తాడు ॥ఎక్కు॥

ఆతడు: ఎక్కలేనే నేనెక్కలేనే - ఇంతింత కొండల్ని నేనెక్కలేనే!
॥ఎక్క॥

ఆతడు: మగవాళ్ళ కాసామి బిడ్డల పుట్టిస్తేను -
తొమ్మిది నెలలు మోసి కనలేను -కనలేను ॥ఎక్క॥

ఆమె : చీటిక మాటికి చిరాకుపడుతూ-
దేవుడు దయ్యం అనుకోకుంటే
పిల్లలు ఏలా పుడతారో రయ్యో కోదండం
నీ ఇల్లేలా నిలబడతదిరో రయ్యో కోదండం-

ఆతడు: ఇళ్ళూ వాకిళ్ళన్ని వుండినా - ఇనప్పెట్టెలో డబ్బులుండినా
పిల్లలెందరని అడుగుతారురా-
డబ్బూ దస్కం అడగరురో దండం కోదండం -
నీ కులమూ గోత్రమూ నిలబడురో దండం కోదండం-

ఆతడు: పిల్లా జెల్లా కలిగారంటే-ఇంట్లో జనాభా పెరిగిందంటే
జలసాలకు చోటుండక పైగా- గుటకలొక్కటి మెదకుపడతదే
తలచుకుంటే దడబుడతాదే-గుండెలు జారిపోతాయే
వద్దు వద్దు వద్దు - సంతానమేమీ వద్దూ -

ఆమె : పదరా పదరా మగడా - తెలుసుకోర పామరుడా
పాపాయిలు లేకుంటే బ్రతుకే బండలు గదరా -
గొడ్డుబోతురాలని నను లోకులాడిపోస్తారూ-
మంచికి చెడ్డకు పిలవక చిన్నచూపు చూస్తారూ-
పసికందును కలిగించే భారము నీదేకదర -
లేకపోతే పాడునింద నీకే మిగులును గదరా -

ఆతడు: గోవింద—గోవి ద..

అందరు: ఎక్కురాజా, కొండెక్కురాజా, ఎక్కురాజా,కొండెక్కురాజా
గోవింద....గోవింద....
ఎక్కురాజా—కొండెక్కురాజా—

శ్రీ పద్మనాభ, విజయవాడ-2.

మాధవీ ఆర్ట్ ప్రొడక్షన్స్

వంశోద్ధారకుడు

